# యోగ్యుడు

పోట్లూరి సుబ్రహ్మణ్యం




**అ**ది పెళ్ళివారిల్లు అందులోనూ మగపెళ్ళి వారిల్లు అంతా హడావుడిగా తిరుగుతున్నారు రాఘవయ్యగారి ఆఖరి కొడుకు వివాహం రాఘవయ్యగారు ఓ సంవత్సరం క్రితం సబ్ట్రెజరీ ఆఫీసరుగా రిటైరయ్యారు ఆయనకు నలుగురు కొడుకులు పెద్దకొడుక్కి ఉండూర్లోనే మునిసిపాలిటీ ఆఫీసులో ఉద్యోగం రెండవవాడు స్టేట్ బాంకులో ఉద్యోగం సంపాదించుకొన్నాడు ప్రక్క ఊర్లో ఉన్న బ్రాంచి ఆఫీసులో ఉద్యోగం రోజూ పోయి వస్తుంటాడు మూడవవాడు అదే ఊర్లో సబ్ట్రెజరీ ఆఫీసులో గుమాస్తా ప్రస్తుతం చివరివాడు బి యస్సీ వరకు చదివి ఉద్యోగం కోసం ప్రయత్నించక మెడికల్ స్టోరు నడుపుతున్నాడు రాఘవయ్యగారికి తాతలనాటి రెండంతస్తుల భవనముంది ఆయనకు మూడొందలు వరకూ పెన్షను వస్తుంది ముగ్గురు కొడుకులూ జీతమంతా తండ్రి చేతిలో పోస్తే, నాలుగవ కొడుకు షాపులో ఆదాయం, పెట్టుబడులు ఎప్పటికప్పుడు లెక్కగట్టి తెలియజేస్తుంటాడు రాఘవయ్య కొడుకుల జేబు ఖర్చుకి తనే ఇంతని ఇస్తాడు ఏది ఏమయినా అది అసలు సిసలైన ఉమ్మడి కుటుంబం

రాత్రి ఎనిమిది గంటలకు ముహూర్తం ముఖ్యమైన వాళ్ళు తా రెండు రోజుల క్రితమే వచ్చారు పెళ్ళి రోజు కాబట్టి ఉదయం నుంచి బంధువులు రావడం రద్దీగా ఉంది వచ్చినవాళ్ళను పరామర్శించడం, వాళ్ళకు కాఫీ టిఫిన్లు అందించడం అంతా హడావుడిగా ఉంది పచ్చని తోరణాలు లక్ష్మీకళను చూపుతున్నాయి రాఘవయ్యగారూ, మిగతా అతని కుటుంబ సభ్యులంతా రామం ఇంకా ఎందుకు రాలేదా అని ఆలోచిస్తున్నారు రామం రాఘవయ్యగారికి స్వయాన తమ్ముని కొడుకు అతనంటే ఇంటిల్లపాదికీ ప్రాణం మధ్యాహ్నం ఒంటిగంటకు వచ్చాడు రామం భార్యాబిడ్డలతో

ఆ రాత్రి రాఘవయ్యగారి స్తోమతకు తగ్గట్లు పెళ్ళి వైభవంగా జరిగింది అందంతోబాటు బి ఎ వరకు చదివిన విద్యావంతురాలయిన కోడలు రావడం అతనికి సంతోషాన్ని కలిగించింది క్రొత్త చుట్టాల పరిచయాలతో, సరిక్రొత్త చీరల గరగరలతో, వియ్యపురాళ్ళ ఛలోక్తులలో, బావామరదళ్ల సరస హాస్యోక్తులలో జరిగిపోయింది కాలం రామం ఓ పది రోజులుండి తర్వాత హైదరాబాదు బయలుదేరాడు అందరూ బాధగా వీడ్కోలిచ్చారు నిన్న మొన్న పెళ్ళయిన రాజ్యలక్ష్మి కూడా కళ్ళనీళ్ళు పెట్టుకొంది ప్రయాణమవుతూ ఉంటే

'అవును రాఘవయ్యగారింట సభ్యులయిన ప్రతి ఒక్కరికీ ఈ ఆపేక్షలూ, ఆదరణలూ తప్పవేమో అది తరతరాలుగా వస్తున్న ఆ ఇంటి మహాత్మ్యమేమో, అనుకొన్నాడు రామం పెదనాన్న గురించి ఆలోచిస్తూ

*　　　*　　　*

లక్ష్మి కాపురానికి వచ్చి అప్పుడే నెల అయింది కాని అక్కడ పరిస్థితులు ఇప్పటికీ వంటపట్టించుకో లేకపోతోంది మొత్తం రాఘవయ్యగారిల్లు రెండతస్తుల భవనం ముందు, వెనుక చాల ఖాళీ స్థలముంది క్రింద వరండా, మధ్యలో హాలు, అనుకొనే నాలుగు గదులూ ఉన్నాయి మేడమీద రెండు గదులూ వరండా ఉన్నాయి రెండు గదుల్లో ఒకదాంట్లో తనూ, తన భర్త ఉంటారు రెండవ గది స్పేర్‌గా ఉంటుంది ఎవరైనా బంధువు లొస్తే దాన్ని వాడుతారు క్రింద ఉన్న మూడు గదుల్లో ముగ్గురు అన్నదమ్ములూ, వాళ్ళ పిల్లలూ పడుకొంటారు వాళ్ళ వస్తువులూ, వాళ్ళ పిల్లల వస్తువులూ పెట్టుకొంటారు నాలుగవ గదిలో బట్టలూ అవీ, ఇనుప బీరువా మొదలయిన వస్తువులుంటాయి రాఘవయ్య దంపతులు బయట వరండాలో పడుకొంటారు హాల్లో కామన్ రేడియో ఉన్నా, ప్రతి ఒక్కరికీ పాకెట్ ట్రాన్సిస్టర్ ఉంది పగలంతా కలసి తిరిగినా, పడుకోబోయేటప్పటికి ఎవరి గదిలో వారు చేరుకొంటారు పెద్దా, చిన్నా కలసి పాతిక మందున్న పెద్ద కుటుంబం అది

క్రొత్త కోడలు కనుక తనకు ఇప్పటి వరకు పెద్దపెద్ద పనులు అంట గట్టడం లేదు తను ఇప్పుడు వంట రూములో కూరలు తరగడం వరకే చేస్తోంది అన్నం వండి వార్చడం, గిన్నెలు కడగడాలూ, పప్పురుబ్బడం, భోజనాలు పెట్టడం ఇవన్నీ అత్తగారు, పెద్దకోడలు చూసుకొంటున్నారు

మిగతా ఇద్దరి కోడళ్ల డ్యూటీ బట్టలుతకడం, టిఫిన్ కారియర్లు సర్ది పిల్లల్ని స్కూలుకు పంపడం లక్ష్మికి సన్నగా వణకు మొదలయింది ఆలోచిస్తుంటే తననూ బట్టలుతికే పనికి నియమిస్తారేమో ! ఆ బావి దగ్గర రోజూ అంత ఎత్తున పడే వాటిని చూస్తుంటే భయం పుడుతూ ఉంది ఇంత అందమైన, నాజూకయిన తన శరీరం ఇంకేమయినా ఉందా అయినా పెళ్ళయిన వెంటనే వేరే కాపురం పెట్టక ఇదేమిటి ? అనుకొంది

ఆ రాత్రి చల్లగా అసలు విషయం ఎత్తింది లక్ష్మి ప్రక్కలో బాంబు పడ్డట్లు ఫీలయ్యాడు వేణుగోపాల్

"ఏమిటి నువ్వనేది" అన్నాడు చివరకు

"మనం వేరు కాపురం పోదామండీ అందరం దొడ్డి భోజనం కలసి చేయడం, సర్కస్ గుడారంలో లాగా పిల్లల అల్లరి ఒక ప్రశాంతమయిన వాతావరణం

ఉండేవాడని, కాల క్రమేణా ఇప్పుడు వంద రూపాయల అద్దె ఇంట్లో ఉంటున్నాడని, దీన్నిబట్టే తన ఆర్థికస్థితి అర్థం చేసుకోమని వ్రాశాడు పిల్లలు మాట వినడంలేదని, ఎక్కడ జేబు దొంగలగా తయారవుతారోనని భయంగా ఉందని, తమని మళ్ళీ కలిపి పుణ్యం కట్టుకోమని కోరాడు

వేణుగోపాల్ వ్రాస్తూ, తాను నిక్షేపంలాంటి ఉమ్మడి కుటుంబం చీలడానికి కారణమైనందుకు తగిన శాస్తి జరిగిందని భార్య పశ్చాత్తాప పడుతున్న దని, మామగారు అంగీకరిస్తే క్షమాపణ చెప్పుకొని అందరితో కలసి ఉండడానికి సిద్ధంగా ఉందని తెలియజేసాడు ఇంట్లో పని భారం కావడంతో భార్యకు అప్పుడప్పుడూ గుండెనొప్పి వస్తున్నదని, వైద్యం చేయిస్తున్నాడని వ్రాసాడు ఇలా మెడికల్ షాపు వదలి ఇంటి పనుల్లో ఉండటంతో వ్యాపారం సరిగా జరగటంలేదని, అప్పుల పాలవబోతున్నాడని, ఇది చూసి మామగారు కూడా రావడం తగ్గించేరని, ఎలాగయినా అందర్ని ఒకటి చేసి, ప్రశాంతంగా కాపురముండేట్లు చేయమని కోరాడు

ఉత్తరాలన్నీ పెదనాన్న, పెద్దమ్మకు చూపించాడు రామం

రాఘవయ్య ఒక్కసారి నిట్టూర్చి, "బాబూ! ఈ మార్పు తాత్కాలికమే వీళ్ళ మనసులు మళ్ళీ కొంతకాలం తర్వాత అయినా మారక తప్పవు అయినా మేము ఇప్పుడు కలసి ఉన్నా, పూర్వం మాదిరిగా వాళ్ళు నా మాట వినరు నీవు యోగ్యుడవు నీ దగ్గరనే మా జీవితాల్ని చరమాంకం వరకు వెళ్ళబుచ్చాలనే నిర్ణయానికి ఎప్పుడో వచ్చాము"

"అయితే వాళ్ళ పరిస్థితి ఏమిటి పెదనాన్నా" బాధగా అడిగాడు రామం

"ఏముంది బాబూ! నీవు రేపే వెళ్ళి, మన ఇల్లు ఖాళీ చేయించి వాళ్ళనందులో ఉండమను కొడుకులు కాబట్టి మేము అప్పుడప్పుడూ వెళ్ళి చూసొస్తుంటాము అంత మాత్రమే ?" ఖండితంగా చెప్పేడు జానకమ్మ తల ఊపింది సెలవుపెట్టి ఆ రోజే బయలుదేరాడు రామం

* * *

ఇప్పుడు రాఘవయ్యగారి నలుగురు కొడుకులూ కలిసే ఉంటున్నారు ఒకే ఇంట్లో ఉంటున్నా వేరు వేరు కాపురాలు నిద్ర లేచింది మొదలు పడుకొనేంత వరకూ తీరని శ్రమ చిన్న పిల్లల తగాదాలు కొప్పడితే అన్నదమ్ముల మధ్య ఈర్ష్యా ద్వేషాలు ఒక కోడలు మీద ఒక కోడలు చెప్పుకొని చెవులు కొరుక్కోవడం ఇల్లంతా రణగొణ ధ్వనులు ఒక నిర్ణీత పద్ధతిలేదు ఒక బాధ్యతలేదు ఒక క్రమ శిక్షణలేదు రోజులు గడపడమే తమ ధ్యేయంగా జీవిస్తున్నారు వాళ్ళు ఆ పట్టణంలో అందరితో బాటు ★



తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

నవభారత్ '83

ఇదేమిటో కనుక్కోండి చూద్దాం!

లదడువి నటికఒ ర్భిమా లవెన "బ్బుడ ఫ్అ ర్పెప ది టు బ్బుడ"

చూసేరా — ఎంత సులభమో ?

పైకి ఎంతో కష్టంగా కనబడే చాలా విషయాలు తెలుసుకునే కొద్దీ ఆసక్తికరంగా కనిపిస్తాయి అందులోనూ యండమూరి వీరేంద్రనాథ్ రచనైతే మరీ మరీ—

5 సంవత్సరాల్లో 50 లక్షలు సంపాదించటంకోసం ఒక యువకుడు డబ్బు పదసోపానంలో పడినపాట్లు — దాని చుట్టూ అందంగా, ఆహ్లాదంగా, బ్రిలియెంట్‌గా అతడి ప్రేమను సంపాదించటం కోసం ఇద్దరమ్మాయిలు పడిన అగచాట్లు—

అదే —యండమూరి వీరేంద్రనాథ్

డబ్బు టుది పవర్ ఆఫ్ డబ్బు



డబ్బు డబ్బు

వెల 20రూ

దగ్గరలోవున్న బుక్‌సెల్లర్ వద్ద మీ కాపీని రిజర్వు చేసుకోండి లేదా మీకు కావలసిన పుస్తకాల ధరని మాకు M O చేయండి పోస్టు ఖర్చులకి VPPలో పంపుతాము

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్, విజయవాడ-520002